''నో నాన్నగారూ నేనొక ఫారిన్ రిటర్న్డ్‌ని. అటువంటి నేను మీరు మెచ్చే ఈ పది లక్షల రూపాయిల కట్నం కోసం ఎంత అందగత్తె అయితే మాత్రం ఓ పల్లెటూరి గబ్బిలాయిని ఎట్టి పరిస్థితుల్లోనూ చేసుకోను. పైగా పేరు కూడా చూడండి. ధనలక్ష్మిట ధనలక్ష్మి. ఛీ నాన్సెన్స్'' నూటొకటోసారి వాళ్ల నాన్నగారితో వాదిస్తున్నాడు మిస్టర్ పి.డి.బల్.

పూర్వాశ్రమంలో వీరి పేరు దిబ్బల పెంటయ్య. వరుసగా ఆరుగురు పిల్లలు పుట్టి చని పోతే ఏడోసారి ఈ పేరు పెడితే ఈయనగారు బ్రతికి బట్టకట్టాడని అందరూ చెప్పుకుంటారు. వాళ్ల నాన్నగారికి ఆప్తమిత్రుడయిన ఓ మినిష్టరు గారి పలుకుబడితో ఫెలోషిప్ సంపాదించి అమెరికా వెళ్లాడు. ఓ ఆర్నెల్లు వెలగబెట్టి వచ్చేసరికి ఆయన గారి పేరు పి.డి.బల్‌గా రూపాంతరం చెందింది. ఇండియా వచ్చాక వాళ్ల అమ్మా నాన్నగార్ల పేర్లు కూడా ఈ రకంగా మార్చాలని చూశాడట కానీ, వాళ్లే ఒప్పుకోలేదట. ప్రస్తుతం ఉద్యోగం సద్యోగం ఏమీ లేకపోయినా ఫారిన్ రిటర్న్డ్ కనుక, తగలేసి నంత ఆస్తిపాస్తులున్నాయి కనుక ఆయన గార్కి మార్కెట్లో మాంఛి గిరాకీ వచ్చింది. వాళ్ల ఊరికి పది మైళ్ల దూరంలో గల ఊరికి చెందిన ఓ మోతుబరి ఆసామీ, అమ్మ, ఆవు వరకు మాత్రమే చదివిన తమ పుత్రికారత్నాన్ని పది లక్షల రూపాయిల కట్నంతో ఈయనగార్కి ఇవ్వడానికి రాయబారం పంపాడు. ఇహ ప్రస్తుతానికొస్తే..

''ఏమేవ్! చూశావే! ఈ చవట సన్నాసి ఫారిన్ రిటర్న్డట. అందువల్ల పది లక్షల రూపాయిల కట్నం తెచ్చే ఈ అమ్మాయిని చేసుకోడట. ఇహ ఈ బడుద్దాయి వెధవకు, నాకు ఏ సంబంధం లేదు. ఏం చేసుకుంటాడో చేసుకో పొమ్మను'' ధుమధుమలాడుతూ బయటకు వెళ్లారు పానకాల్రావ్ గారు.

''చూడు నాయనా. ఉద్యోగం సద్యోగం ఎలాగూ లేదు కదా. పది లక్షలిస్తామంటున్నారు. అందంగా వుంటుంది. పైగా ఒకతే పిల్లట. బోల్డు ఆస్తిపాస్తులు......''




●●

ఫైవ్ స్టార్ హోటల్లో జరుగుతున్న ఆ 'మోస్ట్ పాపులర్ లేడీ' పోటీలో పాల్గొని అందరితో డాన్స్ చెయ్యమని 'ధన్' అని తాను పిలుస్తున్న భార్య 'ధనలక్ష్మి'ని పోరాడు బల్ అలియాస్ పెంటయ్య!

●●

– ఇసుకపల్లి పురుషోత్తం

ఓ గంట వాళ్లమ్మగారు క్లాసు తీసుకున్నాక బుద్ధిగా ఒప్పేసుకున్నాడు బల్!

* * *

వివాహం జరిగి మూణ్నెల్లయిపోయింది. ఎంత సేపూ ఆ పల్లెటూరూ, నాగరికత లేని మనుషులూ (నా దృష్టిలో కాదు.'బల్'గారి దృష్టిలో!) ఆ పొలాలూ చూసి చూసి విసుగేసి ( తాగడానికి బ్రాందీ లేకపోతే పోయె, కూల్ డ్రింక్ కూడా దొరకకపోయె) సర్దాగా ఓ నెల్రోజులు అలా అలా తిరిగొద్దామని భార్యతోసహా

బయల్దేరి ఓ పెద్ద నగరానికి చేరాడు.

* * *

ఓ రోజు సాయంకాలం.

"మాడు 'ధన్' డార్లింగ్ (వివాహం అయ్యాక ధనలక్ష్మి పేరు ధన్‌గా మార్చాడు బల్.) త్వరగా తయారవు. ఈ రోజు ఓ ఫైవ్ స్టార్ హోటల్లో మాంఛి కల్చరల్ ప్రోగ్రాం వుంది పోదాం."

"నేను రానండి. అటువంటి హోటళ్లన్నా అక్కడ కొచ్చే వాళ్లన్నా నాకు చాలా అసహ్యం."

"మాడు మై డియర్ ధన్! నేను ఫారిన్ రిటర్న్డ్‌ని. నిన్ను చేసుకున్నందుకు నేను బాధ పడేలా ప్రవర్తించకు" అనడంతో తప్పనిసరయి బయలుదేరింది.

ఆ ఫైవ్ స్టార్ హోటల్‌కి వీళ్లు చేరేసరికి ఏదో ప్రోగ్రాం పూర్తయి "మోస్ట్ పాపులర్ లేడీ" పోటీ ప్రారంభించబోతున్నట్లుగా నిర్వాహకులు ప్రకటించారు. ఇందులో ఆసక్తి వున్న యువతులు పోటీ చేస్తారు. పాల్గొనదలచుకున్న మగవాళ్లంతా తలా ఒక పది రూపాయిలు డబ్బు చెల్లించి టోకెన్లు తీసుకుంటారు. పోటీ ప్రారంభించగానే ఈ టోకెన్లు తీసుకున్నవారంతా అందులో పాల్గొం టున్న యువతుల్లో తాము మెచ్చిన ఓ యువతికి టోకెన్ అందించి వాళ్లతో ఓ పది సెకన్లో, ఇరవై సెకన్లో డాన్స్ చేస్తారు. పోటీ సమయం పూర్తి అయ్యాక ఏ యువతి దగ్గర ఎక్కువగా టోకెన్లు వుంటాయో ఆ యువతి "మోస్ట్ పాపులర్ లేడీ" అన్నమాట!

అది వింటూనే ధన్‌ని పోటీలో పాల్గొనేదాకా ఊర్కోలేదు 'బల్'. (నాగరికత) చివరకు ధన్‌కు కూడా ఎంట్రీ ఫీజు కట్టి స్టేజి మీదకు పంపాడు. అప్పటికే మరో నల్గురు పోటీదారులు స్టేజి పైన వున్నారు.

నిర్వాహకులు మగవాళ్లను టోకెన్లు తీసుకొన వలసిందిగా ప్రకటించడం, వారమ్మదల్చుకున్న అయిదు వందల టోకెన్లు అయిదు నిమిషాల్లోనే అయిపోవడం జరిగిపోయింది. ప్రోగ్రాం ప్రారంభించ బోతున్నట్టుగా ప్రకటించారు నిర్వాహకులు. అసలే పల్లెటూరి అందం, పైగా బెదురు బెదురుగా మాస్తూ నుంచుందేమో మరింత ఆకర్షణీయంగా, అందంగా కన్పిస్తోంది 'ధన్' అందరికీ. అంతే పోటీ ప్రారంభం కావడం, ఈ అయిదొందల మందిలో కనీసం మూడొందల యాభై మంది 'ధన్' వైపుకు దూసుకువెళ్లడం క్షణంలో జరిగి పోయింది. అక్కడ ఏం జరిగిందో 'బల్'కి కన్పించ లేదు. కాని పోటీ ముగిసేసరికి ఎటు వాళ్లటు వెళ్లడం, 'ధన్' స్టేజి మీద స్పృహ తప్పి వుండడం, ఆమె చుట్టూ వున్న టోకెన్లన్నీ లెక్కవేసి 'మోస్ట్ పాపులర్ లేడీ'గా ధన్‌ని నిర్వాహకులు ప్రకటించడం చకచకా జరిగిపోయింది.

* * *

మర్నాడు భార్యతో స్వగ్రామం వెడుతూ ఇక జన్మలో అటువంటి కార్యక్రమాలకి తన భార్యను తీసుకువెళ్లడం కాని, తాను వెళ్లడం కాని జరుగ రాదని స్థిర నిర్ణయం తీసుకున్నాడు అంతటి ఫారిన్ రిటర్న్డ్ 'బల్' కూడా. దానితోపాటే తన పేరు కూడా పూర్వపు స్థితికి దిబ్బల పెంటయ్యగా నిరభ్యం తరంగా మార్చేసుకున్నాడు.

◆

## సందేహం

"నెపోలియన్ "అసంభవం" అన్న శబ్దాన్ని నిఘం టువులో నుంచి తీసివేయమన్నాడంటే ఎందుకో తెలుసా?"

"చెప్పండి నాన్నా"

"ఏ పనైనా సులభంగా చేయగల్గుతామని."

"అయితే నాన్నా అమ్మను తిట్టగలవా?"

— చాగాపురం (గద్వాల)

